మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 30-09-2025 | సంపుటి : 14 | సంచిక :115 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 30-09-2025 | Volume :14 | Issue:115 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తాం:రాంచందర్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ఇవాళ(సోమవారం) విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మొదట ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. అయితే ఎన్నికల షెడ్యూల్ విడుదల అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి , గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు.తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది

2లో

## మరో గొప్ప పథకం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. భాగ్యనగరంలో ఇవాళ(సోమవారం) రూ.5లకే బ్రేక్‌ఫాస్ట్ పథకం అందుబాటులోకి వచ్చింది. మోతీనగర్, మింట్ కాంపౌండ్ వద్ద ఉన్న ఇందిరమ్మ క్యాంటీన్)లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి. తొలిదశలో 60 ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లలో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ తర్వాత భాగ్యనగర వ్యాప్తంగా 150 ఇందిరమ్మ క్యాంటీన్లలో బ్రేక్‌ఫాస్ట్ పథకానికి శ్రీకారం చుట్టింది జీహెచ్‌ఎంసీ. రోజుకూ 25 వేల మందికి మిల్లెట్ టిఫిన్స్ అందించనుంది. మెనూలో ఇడ్లీ, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ ఉప్మా, పూరీలు, పొంగల్ ఉండనున్నాయి. ఒక్కో ప్లేట్‌కు రూ.19ల ఖర్చు అవుతుండగా... రూ. 14లను భరించనుంది జీహెచ్‌ఎంసీ. ఈ క్యాంటీన్లు వారానికి ఆరురోజులు కొనసాగుతుండగా.. ఆదివారం మాత్రం సెలవు ఉంటుంది. ఇప్పటికే 150 అన్నపూర్ణ కేంద్రాల ద్వారా రూ.5లకే మధ్యాహ్న భోజనం అందిస్తోంది బల్దియా. మింట్ కాంపౌండ్‌లో ఐదు రూపాయలకే బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పరిస్థితిని కోలుకోలేని విధంగా గత కేసీఆర్ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. అయిన తాము ఎవరినీ బద్నామ్ చేయాలని అనుకోవడం లేదని చెప్పుకొచ్చారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అప్పుడు గరీబీ హటావో నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు అనుగుణంగా తమ ప్రభుత్వ పాలనా సాగుతోందని తెలిపారు. రూ.200 యూనిట్ల పవర్ ఇస్తున్నామని అన్నారు. ఐదు వందలకే గ్యాస్ ఇవ్వబోతున్నామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు అమలు చేస్తున్నామని



వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనిపించి ఆర్టీసీ అద్దెకు తీసుకునేలా ప్రణాళికలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కేటీఆర్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ కౌంటర్..



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై చేసిన కామెంట్స్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ప్రాజెక్టులపై పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అడ్డగోలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ(సోమవారం) ఆయన మీడియాతో మాట్లాడారు. ఆల్మట్టి ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టు స్టే ఉందని ఆయన గుర్తుచేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపుకు తాము వ్యతిరేకమని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఎత్తు పెంచకుండా అడ్డుకుంటామని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు.ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. కోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో కాంగ్రెస్ హయంలోనే తెలంగాణకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ఆరోపించారు. కేటీఆర్ తన మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఉత్తమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీకి మంత్రి ఉత్తమ్...

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేపు(మంగళవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉదయం 6:45 గంటలకు శంషాబాద్ నుంచి ఢిల్లీకి పయనం అవుతారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ఉత్తమ్ కలువనున్నారు. ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల పంట ప్రొక్యూర్ చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 52 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్మెంట్ మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చిందని చెప్పారు. మిగిలిన ధాన్యం ప్రొక్యూర్మెంట్‌కు కూడా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాముల్లో, రైస్ మిల్లులో ధాన్యం నిండిపోయి ఉందన్నారు. ధాన్యం తలింపుకు 300 ట్రైన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తానని మంత్రి ఉత్తమ్ వివరించారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. ముగిసిన మొదటి రోజు విచారణ..

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. ఇవాళ (సోమవారం) ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుఫు న్యాయవాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుఫు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులూ వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగనుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం:



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) స్థానిక సంస్థల ఎన్నికల కు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ

2లో

## ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయొచ్చా..?

దసరా తర్వాత తెలంగాణలో అసలు పొలిటికల్ ధమాకా షురూ కాబోతోంది. ఏకంగా నెలరోజులపాటు లోకల్ ఫైట్‌కు షెడ్యూల్ ఫిక్స్ అయ్యింది. ఎలక్షన్ కోడ్ కూడా అమల్లోకొచ్చేసింది. ఈ క్రమంలోనే సంతానం లిమిట్ ఎత్తేస్తారా..? లేదా..? అన్న అంశం హాట్ టాపిక్?గా మారింది. గతంలో ఇదే అంశంపై స్పందించిన పలువురు మంత్రులు సైతం రూల్‌ను బ్రేక్ చేస్తామన్న సంకేతాలివ్వడం ఆసక్తి రేపింది. ఆమధ్య ఏపీ సీఎం చంద్రబాబు సంతానం లిమిట్ ఎత్తివేశారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ఈ నిబంధనని అమల్లోకి తీసుకురాగా%ా% ఆ తర్వాత జరిగిన పలు మార్పులతో ఆ రూల్‌ను చంద్రబాబు బ్రేక్ చేశారు. ఇక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాన్ని టచ్ చేయలేదు. పాత పద్ధతికే ఓటేసింది. అయితే ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి%ా% ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. గతేడాది డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలోనూ ఈ ప్రతిపాదన రాగా మంత్రివర్గం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈమధ్యే సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేసే యోచనలో ఉన్నట్టు తెలిపారు. ఇటీవలి కాలంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోతోందని, ఈ క్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కూడా తగ్గే చాన్స్ ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయన్నారు. దీంతో

2లో



## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తాం:రాంచందర్ రావు

ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం:

జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వాతావరణం బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు టీటీడీపీ నేత ప్రదీప్ చౌదరి. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై కోపంగా ఉన్నారని తెలిపారు. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు కానీ.. కొత్త నగరాన్ని కడతానని రేవంత్‌రెడ్డి ఫోజులు కొడుతున్నారని దెప్పిపొడిచారు. నగరంలో కనీసం మోరీలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, వీధి దీపాలు వెలిగించే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖ మంత్రిగా విఫలమైన ముఖ్యమంత్రి.. మరో కొత్త నగరం కడతానని పోజులు కొడుతున్నారని విమర్శించారు. ఒకప్పుడు తెలుగువారు దేశంలో ఉన్నారని ఎన్టీఆర్ నిరూపిస్తే.. దేశంలో తెలంగాణ వారున్నారని కేసీఆర్ నిరూపించారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయొచ్చా..?

పాత రూల్ బ్రేక్ అవుతుందనుకున్నారంతా. కానీ గత ప్రభుత్వంలాగే రేవంత్ సర్కార్ కూడా ఆ రూల్‌ను టచ్ చేయలేదు.
ఇకీ మధ్యే సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలను కనాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ మేరకు ఏపీలోని పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. దీంతో తెలంగాణలోనూ అదే జరుగుతుందన్న చర్చ జోరుగా సాగింది. కానీ పంచాయతీరాజ్ చట్టంలోని రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సెక్షన్ 21(3)ని మాత్రం సవరించలేదు. దీంతో ముగ్గురు పిల్లల నిబంధన యథాతథంగానే ఉంది. సో%8% పాత నిబంధనల ప్రకారమే సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది.

## తీరక పువ్వులతో బతుకమ్మ పేర్చిన మహిళలు

**తొమ్మిది రోజులు గౌరమ్మకు పూజలు**

**ఊరువాడనా సద్దుల బతుకమ్మ సంబరాలు**

**ఊరువాడనా గల్లి గల్లిన ఉయ్యాల పాటలే**

**దేవరుప్పుల మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు**



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ నిర్వహించిన మహిళలు. బతుకమ్మ పాటలతో ఆడి పాడిన మహిళలు చిన్నారులు . గౌరమ్మను కోలుస్తూ ఆడిపాడుతున్న మహిళలు. వాడవాడనా గల్లి గల్లిన ఉయ్యాల పాటలే. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ. మహిళలంతా ఒకే చోట చేరి ఆడి పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. తీరక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. వందలాది మంది మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడినారు. తెలంగాణలో పకృతిని ఆరాధించే గొప్ప పండుగను మహిళలు తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో పూజించడం జరిగింది. చేనులో దొరికే గునుగు పువ్వు తంగేడు పట్టు కుచ్చులు గుమ్మడి పూలు బంతిపూలు కట్ల పూలు ఇలా తీరక పూలతో బతుకమ్మను అలంకరించారు . పలు గ్రామాల్లో డిజె సాంగ్ పెట్టుకొని మహిళలు బతుకమ్మను పాటలతో కోలాలతో న్యాత్యాలు చేశారు. ఉల్లాసంగా ఉత్సాహంగా బతుకమ్మ సంబరంలో పాల్గొన్న మహిళలు.

## సరస్వతీ నమస్తుభ్యం

మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 29 దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని మూలనక్షత్రం సందర్భంగా మార్కాపురం పట్టణంలో అమ్మవార్లు సోమవారం వివిధ అలంరణలో భక్తలకు దర్శనం ఇచ్చారు. అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు రాజ్యలక్ష్మీ అమ్మవారి మూలవిరాట్ ఉత్సవ మూర్తికి అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మీ అమ్మవారు విద్యాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు. మార్కండేశ్వర స్వామి ఆలయంలో జగదాంబ కాళరాత్రి అలంకారంలో దర్శనం ఇచ్చారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను పర్యవేక్షించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల పుల్లారావు, కార్యదర్శి వక్కలగడ్డ సురేశ్ కుమార్, కోశాధికారి చక్కా మాలకొండ చిన్న నరసింహారావు కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహించారు. వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. జవహర్ నగర్‌లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో విద్యాలక్ష్మీ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.

## ఘనంగా తిరుమలగిరి పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు





**తిరుమలగిరి సెప్టెంబర్ 29 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు తిరొక్క పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మలను ముస్తాబు చేసి చెరువుగట్టుల వద్దకు తీసుకువెళ్లి గుంపులు గుంపులుగా బృందాలుగా ఏర్పడి సంబరాలు జరిపారు. చెరువుల గట్టు నిండా చప్పట్ల మ్రోగింపులు, బతుకమ్మ పాటల రాగాలు, డీజే సౌండ్ల ఘోషతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ ఆటలతో మురిసిపోయారు. సాంప్రదాయ శైలిలో కట్టిన బతుకమ్మలతో పాటు ఆధునిక శైలిలో ముస్తాబైన బతుకమ్మలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. గట్టంతా వెలుగుల రశ్మలతో మెరిసిపోగా, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలసి బతుకమ్మ సంబరాలను మరింత రసవత్తరంగా మలిచారు. ఈ వేడుకల్లో బతుకమ్మ ఘాట్లన్నీ దద్దరిల్లిపోయాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు స్వయంగా సిద్ధం చేసిన వంటకాలతో పంచిపెట్టుకుంటూ ఆనందం పంచుకున్నారు.తిరుమలగిరి కేంద్రంలోనూ,గ్రామాల చెరువుల వద్దనూ బతుకమ్మ ఉత్సవాలు సాంస్కృతిక వేడుకల వాతావరణాన్ని తీసుకొచ్చి పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

## ప్రకృతిని ఆరాధించే పూల పండుగ బతుకమ్మ

**నాగారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**తీరొక్క పూలతో పూజలు**

**బతుకమ్మ పాటలతో మార్మోగిన గ్రామాలు**

**ఉత్సాహంగా పాల్గొన్న యువతులు మహిళలు**

**పోయిరా బతుకమ్మ మళ్ళీరా బతుకమ్మ అంటూ నిమజ్జనం**





**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 29)** క్కేసి పువ్వేసి చందమామ... ,ఒక్క జాములాయే చందమామ.... అంటూ ప్రకృతిని పూజించే పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తంగేడు గునుగు బంతి, తామర పువ్వు పట్టుకొచ్చు పట్నం బంతి గుమ్మడి పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి అలంకరించారు. నాగారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో మహిళలు చెరువుగట్టు వద్దకు వచ్చి ఒకచోట చేరి ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ... ఏమేమి కాయొప్పునే గౌరమ్మ... , బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో... చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈవాడలోన... అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద కలిసి సంతోషంగా ఆడి పాడారు. పుర ప్రముఖులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పోయిరా బతుకమ్మ మళ్లీరా బతుకమ్మ అంటూ స్థానికంగా ఉన్న చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. బతుకమ్మ ఆడుకోవడానికి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ వేడుకల్లో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు సూచనల మేరకు ఎస్సై షేక్ యాకుబ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





**ఉప్పల్, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ లోని శ్రీ మహంకాళి రామాలయంలో సోమవారం సాయంత్రం మహిళల సంతోషంగా పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తున్న ఆవేలి పద్మ





**ధర్మసాగర్ సెప్టెంబర్ 29 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో దసరా పండగ సందర్భంగా అవేలి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మొదటి బహుమతి పదివేల 16లు
రెండవ బహుమతి ఐదువేలపదహార్లు బహుమతిగా ప్రకటించగా అందులో మూడు టీములు పాల్గొనడం జరిగింది. అందులో ఫస్ట్ ప్రైజ్ %= = =% టీం కెప్టెన్ రబ్బాని పది వేల రూపాయలు అందుకొనగా అంబేద్కర్ టీం రెండవ బహుమతిగా 5000 రూపాయలను కెప్టెన్ వంశీ అందుకున్నారు ఈ కార్యక్రమంలో దేవనూరు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంకటి తిరుపతి ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి పాషా ధర్మసాగర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంగంటి రంజిత్ కాంగ్రెస్ నాయకులు కే రమేష్ దేవనూరు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురుగురి విజయ్ మరియు యువకులు ప్రజలు పాల్గొనడం జరిగింది


## సద్దుల బతుకమ్మ పండుగ కు సంపుల కవర్ల పంపిణీ చేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ద్వారా ఏర్పాటు చేసిన బతుకమ్మ కవర్లను వివిధ కాలనీలకు బస్తీలకు బతుకమ్మ సంపులు ఏర్పాటు చేసి వారికి కవర్లను పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల ప్రతినిధులను పిలిచి వారందరికీ బతుకమ్మ సంపులకు కవర్లను పంపిణీ చేయడం జరిగింది, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ కూడా దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అందరికీ అడ్వాన్సుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మహంకాళి ఆలయంలో శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**ఉప్పల్, సెప్టెంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ మహంకాళి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శనం, ఏకాదశ హరతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హెూమం, సాయంత్రం ప్రదోషకాల, చతు షష్టపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హరతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి, కొల్లు బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు బజారు జగన్నాథ్ గౌడ్, ఆలయ కమిటి ప్రతినిధులు బిక్కుమళ్ల అంజయ్యగుప్త, సల్ల రాజిరెడ్డి, ఈగ ఆంజనే యులు, భాస్కర్, గుమ్మడవెల్లి కృష్ణ, మురళీ, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, నరేష్, శాగ శేఖర్, రాఘవేంద్ర, , కాసిరెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :** స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజాసంక్షేమ,పథకాలను,హామీలను, వాగ్దానాలను అమలు చేసుకుంటూ వస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ అన్న ఇచ్చిన మాటకు కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిన సందర్భంగా సోమవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గంలో గల మూసాపేట్ డివిజన్ లోని గ్రేటర్ హైదరాబాద్ పురపాలక సంస్థ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని. ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు ,కల్పన ,జోజమ్మ, సంధ్య, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**నమస్తే హైదరాబాద్) :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి కోదాడ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కార్యక్రమంలో నేను ఈరోజు పాల్గొనడం నా జన్మ ధన్యమైందని ఇలానే నిత్యం ఈ బతుకమ్మ ఆటపాటలో పాల్గొనాలని ఉందని సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తెలంగాణ రాష్ట్ర మహిళల సంప్రదాయం పువ్వులను పూజించడం ప్రత్యేకమైన అలవాటు, అభిరుచిని ఈ నవరాత్రుల సందర్భంగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీస్సులతో కోదాడ పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ పాడిపంటలతో సుఖశాంతులతో నిత్యం ఇదే సంతోషంతో ప్రతి ఒక్క కుటుంబంలో దసరా ఉత్సవాలు జరుపుకొని ముందుకు సాగాలని మన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆమె ప్రత్యేకంగా అమ్మవారిని కోరినారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణంలో గల పసి పిల్లవాడి నుండి పండు ముసలి అవ్వ తాత వరకు, మరియు ప్రతి ఒక్క మహిళా సోదరీ సోదరీమణులు, పట్టణ రాజకీయ ప్రముఖులు, విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు, వివిధ హెూదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, భక్తులు, ఈ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ సంబరాలు ఘనంగా మేళ్ల తాళాలతో, చప్పట్లతో, కోలాటాలతో, డిజె సౌండ్ తో ఘనంగా నిర్వహించినారు.

## బహుజన సమాజ్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షులుగా ఎర్ర రాంబాబు ఎన్నిక




**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 29)** బహుజన సమాజ్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షులుగా ఫణిగిరి గ్రామవాసి ఎర్ర రాంబాబు ఎన్నికయ్యారు. బహుజన సమాజ్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ అధర్ సింగ్ రావు, ఎమ్మెల్సీ సురేష్ ఆర్యాల ఆదేశాల మేరకు రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య,దాగిల్ల దయానంద్, నిషాని రామచంద్రంల అనుమతితో జిల్లా ఇన్చార్జిలు అధ్యక్షులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా సూర్యపేట జిల్లా అధ్యక్షులుగా ఎర్ర రాంబాబు, ఇన్చార్జిలుగా కొండమీది నరసింహారావు,మామిడి స్టాలిన్ లను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర రాంబాబు మాట్లాడుతూ రాజ్యాధికార సాధనకు బహుజనులు కృషి చేయాలని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతతో బహుజన రాజ్యం సాధించవచ్చని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. ప్రజల సమస్య కోసం పోరాడుతానని, బిఎస్పి పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## గుండెపూరీలో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు





**తిరుమలగిరి సెప్టెంబర్ 29 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు మిగిలిన రోజుల కంటే 9వ రోజు పేల్చే బతుకమ్మ చాలా పెద్దదిగా తీరక్క పువ్వులతో అలంకరించబడి ఉంటుంది. ఎన్ని రకాల పువ్వులు దొరికితే అన్ని రకాల పువ్వులతో ఎత్తైన బతుకమ్మను పేరుస్తారు పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మను కూడా తయారు చేస్తారు ఆ తర్వాత పసుపు గౌరీదేవి ప్రతిమను తయారుచేసి పూల మధ్యలో ఉంచి పూజిస్తారు. పూజ తరువాత ఆ పసుపును మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు మహిళలు పసుపు, కుంకుమలతో సౌభాగ్యంగా ఉండాలని ఇలా చేస్తారు. ఆ తరువాత గుండెపూరిలో మహిళలు బతుకమ్మలతో మధ్యలో ఆటలాడి పాటలు పాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ శాఖ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా పద్మ దేశాయ్ నియామకం



**ఉప్పల్, సెప్టెంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓయూ తార్నాక ప్రాంతానికి చెందిన పద్మ దేశయ్ ని తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం కి వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పద్మ దేశాయ్ పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి. నన్ను రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించిన పద్మ దేశాయ్ కు సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ లోగల బొప్పన్ చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లేకల అంజి రెడ్డి,నిధనకవి సుధాకర్,ఈగ సంతోష్ ముదిరాజ్,శమీర్పేట్ వినోద్ రెడ్డి,శమీర్పేట్ రోకేష్ రెడ్డి,సుమన్ శర్మ,తుమల దేవి రెడ్డి,రంగనాథ్ గౌడ్,రమాకాంత్ రెడ్డి,సునీత,ప్రమోద,నర్సింహ రెడ్డి,సురేష్,బోడిగా మల్లేశ్,కస్తూరి టిల్లు,బీమ్ సేన్,ఉపేందర్ రమణ రెడ్డి,మోహన్ నాయక్,గణేశ్,వెంకట్ రెడ్డి,సుబ్బ రెడ్డి,చంద్ర రెడ్డి,భిక్షపతి,వెంకట్ రెడ్డి,దామోదర్ రెడ్డి,కొండల్ రెడ్డి,రజిత,రెడ్డిగారి సత్తి రెడ్డి,రెడ్డిగారి సంజీవ్ రెడ్డి రెడ్డి,నాగరాజు ,సుమలత,కృష్ణ వేణి,భారతమ్మ,సుధ,సువర్ణ,మల్లమ,జోతి తదితరులు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం.



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :** ఆల్విన్ కాలనీ124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ కాలనీ లో నివసించే ఎమ్. నాంచారమ్మ(80) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. షేక్ బీబీ, సోమేశ్వరరావు, రామకృష్ణ, కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్





**ఉప్పల్, సెప్టెంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** సద్దుల బతుకమ్మ ను నాచారం డివిజన్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ ఆడి పాడి సంబరాల్లో మునిగిపోయారు.

అలాగే అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కలిసి బతుకమ్మ ఆడారు.

మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటున్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ధర్మసాగర్ ప్రజలు



**నమస్తే హైదరాబాద్సెప్టెంబర్ 29** సద్దుల బతుకమ్మను ధర్మసాగర్ లో మహిళలు చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు బతుకమ్మ సంబరాలు ఆడి పాడి సంబరాల్లో మునిగిపోయారు అలాగే ధర్మసాగర్ డ్యామ్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కులమత బేధాలు లేకుండా మహిళలంతా ఒకచోట చేరి ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు తీరొక్క పువ్వులతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు వందలాది మంది మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...






## 8 రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం... ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్... జూలూరి రమేష్ బాబు..

**నమస్తే హైదరాబాద్ :** సోమవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ పురపాలక సంఘం ఛైర్మన్ లు శ్రీశైలం, సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారిని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుక తో నేర్చుకున్నారు అని, ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గోప్ప విషయం అని అన్నారు. జైపాల్ యాదవ్ , ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గోవర్ధన్, విజయ్ గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ , పెద్ద సంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారి కి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూయార్క్‌ను మరిపించేలా

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచం అబ్బురపడేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని కడతామన్నారు. దుబాయి, న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లివచ్చి అద్భుతంగా ఉన్నాయంటూ ఇంకెన్నాళ్లు గొప్పగా చెప్పుకొంటామని ప్రశ్నించారు. మన ప్రాంతం గురించి బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేయాలన్నదే తన సంకల్పమని ప్రకటించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని, ప్రపంచమంతా దీనివైపే చూసేలా చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ సిటీలో ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు ప్రజలందరి సహకారం కావాలి. చిన్న చిన్న సమస్యలేవైనా ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరిస్తాను.రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం" అని అన్నారు. వచ్చే డిసెంబరులో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని అన్నారు. ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటున్నారని, తనకు ఇక్కడ భూములున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భూములుంటే వాటిని ఎవరైనా లాకర్‌లో పెట్టుకుని తిరుగుతారా? వాటిని దాచిపెడితే దాగేవా? అని ప్రశ్నించారు. అర్థంలేని విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. "ఆనాడు కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ముందుచూపు ఆలోచన వల్లే నేడు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ, ఔటర్ రింగ్‌రోడ్డు సదుపాయాలు వచ్చాయి" అని సీఎం అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సింగరేణి కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి ఫ్యూచర్ సిటీలో పది ఎకరాలు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. 2026 డిసెంబరులోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రాజకీయం చేయొద్దని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీదేనని, ఏఐ టెక్నాలజీతో రూపుదిద్దుకోనున్న ఈ సిటీ ప్రపంచానికే తలమాణికం కాబోతోందని అన్నారు.



# దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా... సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న జెఎస్ డాన్స్ స్టూడియో విద్యార్థినీలు...

## ప్రత్యేక ఆకర్షణకు నిలిచిన భరతనాట్యం... నాట్య గురువులను సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు...

**నమస్తే హైదరాబాద్ :**కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు బతుకమ్మ కోలాటం భక్తి శ్రద్దలతో భజనలతో పూజించడం జరుగుతుంది. అందులో భాగంగానే సంస్కృతిక కార్యక్రమాలు కూడా జేఎస్ డ్యాన్ స్టూడియో కల్వకుర్తి వారిచే చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చారు. చిన్నారులు చేసిన భరతనాట్య నృత్యం కన్నుల పండుగలాగా అందరిని ఆకట్టుకునే విధంగా వచ్చిన భక్తులను ఆకర్షించే విధంగా చక్కటి నృత్యం చేశారు. ఇందులో భాగంగానే నృత్యం చేసిన చిన్నారులకు శాలువాతో సన్మానం మెమొంటోతో సత్కరించారు. వీరికి డాన్స్ శిక్షణ ఇచ్చిన మౌనిక రెడ్డిని. డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ జేఎస్ స్టూడియో అధినేతను.



ఆలయ ట్రస్ట్ సభ్యులు సన్మానించారు మేముంటే సత్కరించారు. అడుగంటి పోతున్న కళ్ళను వెలుగుతీస్తూ గత 20 సంవత్సరాల నుంచి కల్వకుర్తిలో నిత్యం ఎన్నో కార్యక్రమాలు చేయడంతో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన జేఎస్ డ్యాన్స్ స్టూడియో ద్వారా ఇలాంటి కార్యక్రమాలు తిలకించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధినేత జూలూరి రమేష్ బాబు. రవి. శేఖర్. ప్రవీణ్. రేవంత్ నితిన్ సంబు తరుణ్ పూలగిరి కిరణ్ ప్రసాద్ మహిళా భక్తురాల్లో మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఎండి మరియు హైదరాబాద్ సిపిగా బాధ్యతలు తీసుకున్న విసి సర్జనర్ ఐపిఎస్ ను శాలువాతో సన్మానించిన... చింతపల్లి వెంకటయ్య గౌడ్....



**నమస్తే హైదరాబాద్ :** సోమవారం కళాభవన్ లో ఆర్టీసీ ఎండి బాధ్యతలుగా గత కొన్ని సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన సజ్జనర్ ఐపీఎస్ బస్ భవన్ లో రోడ్డు రవాణా ఎండిగా గత కాలంలో చక్కటి ప్రతిభ సాధించారు. అనంతరం ఇటీవల బదిలీల ప్రక్రియ లో భాగంగా హైదరాబాద్ సిపిగా కమిషనర్ గా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కళాభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా సర్జనార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు


# రోడ్డున పడ్డ వృద్ధ దంపతులకు అండగా నిలిచి. తన సొంత ఖర్చులతో ఇళ్ళు నిర్మించిన. ధీరావత్ చందు నాయక్



**నమస్తే హైదరాబాద్ :** రోడ్డున పడ్డ వృద్ధ దంపతులకు అండగా నిలిచి. తన సొంత ఖర్చులతో ఇళ్ళు నిర్మించిన. ధీరావత్ చందు నాయక్ మిర్యాలగూడ మండలం సామాగాని తండా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందినకేతావత్ రాములు - కమిలి . ఇళ్ళు గత కొన్ని నెలల క్రితం అగ్నిప్రమాదంలో ఇళ్ళ పూర్తిగా కాలిపోవడంతో రోడ్డున పడిన వృద్ధ దంపతులకు అండగాకాంగ్రెస్ నాయకుడు దీరావత్ చందు నాయక్ సొంత ఖర్చుతో వారికి ఇళ్లుని నిర్మించాడు వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్.రిబ్బన్ కట్ చేసి వృద్ధ దంపతులను గృహప్రవేశం చేయించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నేటి యువత అంతా చందు నాయక్ లాంటి యువకులను ఆదర్శనంగా తీసుకోవాలి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి ఆదర్శ యువ నాయకులు ఉన్నందుకు మేము గర్వపడుతున్నాను అని అన్నారు..చందు నాయక్. రైతుల కోసం రోడ్డు వేయించాడు. బోర్ వేయించాడు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సామ్యాగాని తండా ప్రజలకు అండగా నిలబడుతున్నాడు అంటూ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్. బ్రదర్స్ పాల్గొన్నారు..

# దేవాలయాలు ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు,వాటిని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత...

**టాస్క్ సి ఓ ఓ ఐకృత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ...**



**నమస్తే హైదరాబాద్ :** కాట్రామ్ తండా శ్రీ తుల్జా భవానీమాత దేవాలయ అభివృద్ధికి రూ.5,00,000/- లతో సహకారం..సోమవారం మాడుగుల మండలంకాట్రామ్ తండాలోశ్రీ తుల్జా భవానీమాతవిగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన.ఐకృత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డివిగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం అనంతరంఅమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగాసుంకిరెడ్డి గారు మాట్లాడుతూ..దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని,ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని తెలియజేస్తూ, దేవాలయాల అభివృద్ధికి ఎప్పుడు తన తోడ్పాటు ఉంటుందని,తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగామొదటగా ఆలయానికి కలరింగ్ పనులు రూ.4,00,000/-(నాలుగు లక్షలతో) పూర్తి చేసి,ఈరోజు విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా రూ.1,00,000/- (ఒక లక్ష ) చెక్ రూపకంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశామని పేర్కొంటూ,అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు మాట్లాడుతూ...

మా తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ఆలయ కలర్స్ పనుల పూర్తి చేసేందుకు రూ, నాలుగు లక్షల తో పాటు ఈరోజు మరో ఒక లక్ష రూపాయలు చెక్ రూపకంగా అందించి,ఇచ్చిన హామీ కంటే పెద్ద మొత్తంలో సహకారం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని అమ్మవారి ఆశీస్సులతో వారు ఇంకా గొప్ప స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ కాట్రావత్ హంసి రాంలాల్,ఆలయ కమిటీ సభ్యులు కాట్రవత్ అమర్ సింగ్,రవీంద్ర పుజారి,యూత్ ప్రెసిడెంట్ పవన్,నరసింహ,దేవు,రాములు,రాజ్ కుమార్,హరి, రాజు,మంగు,మోహన్ లతో పాటు గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం....

**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తిపట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత ఆరు రోజులు గా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదివారం 7 వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయనకు దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మన పెద్దలు సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదాయాలను మనకు అందించారు అని ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదు అని అన్నారు, దైవ భక్తి,దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి ని,కండె హరిప్రసాద్ ను, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. అనతరం పట్టణానికి చెందిన జే ఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆద్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది డాన్స్ మాస్టర్ శేఖర్ ను చిన్నారులను మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆద్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు ఈరోజు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు,అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయం గా ఉంటుంది అని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు 50 మందికి కి సహాయం అందించడం జరిగింది అన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు







పోల గిరిబాబు, సంబ తరుణ్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి

మూసీ నది పునరుజ్జీవం కోసం నగరవాసులు సహకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం కోల్పోతున్న వారందరికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి .

పేదలకు అన్యాయం జరిగే పని ఏది చేయను : సీఎం రేవంత్‌రెడ్డి

మూసీ నది పునరుజ్జీవం కోసం నగరవాసులు సహకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం కోల్పోతున్న వారందరికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ఎవరినీ నష్టపోనివ్వం.. కష్టపెట్టం. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడుతుంది" అని హామీ ఇచ్చారు. నగరంలోని అంబర్‌పేటలో హైడ్రా పునరుద్ధరించిన 'బతుకమ్మ కుంట'ను ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు అంకితం చేశారు. బతుకమ్మకుంటను ప్రారంభించడంతోపాటు పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వామ్యం చేస్తేనే దసరా, బతుకమ్మ పండుగలకు నిండుదనం ఉంటుందని, ఈ బతుకమ్మ కుంట ప్రారంభోత్సవంలో మహిళలను భాగస్వామ్యం చేయడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. తాము హైడ్రాను ఏర్పాటు చేస్తే కొంత మందికి అర్థం కాలేదని, కొందరికి అర్థమై..క వారి కబ్జాలు భవిష్యత్తులో సాగవని బురద జల్లే ప్రయత్నం చేశారన్నారు. కొవిడ్ తర్వాత పర్యావరణంలో చాలా మార్పులు వచ్చాయని, గంట, రెండు గంటల్లోనే 40 సెంటీమీటర్ల వర్షం కురిసే పరిస్థితులు వాతావరణంలో వచ్చాయని అన్నారు. వాతావరణ కాలుష్యంతో వస్తున్న ఈ మార్పులతో.. ఎక్కడ చూసినా వర్షాలు, ఉపద్రవాలు ముంచు కొస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు నీటి ప్రవాహంతో కళకళలాడుతూ జీవధారగా ఉన్న మూసీనది.. ఇప్పుడు మురికి కూపంగా మారిందన్నారు. అందుకే నగరంలోని చెరువులను విడిపించడం, నాలాలను విస్తరించడం, మూసీ



పునరుజ్జీవనం చేయడాన్ని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. భారీ వర్షం కురిస్తే తట్టుకునే స్థితిలో నగరంలో మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. భవిష్యత్తులో తట్టుకునే ఏర్పాట్లు చేసుకోవాలని, లేకపోతే జీవితాంతం సంపాదించుకున్నదంతా రాత్రికి రాత్రే నీళ్లలో మునిగిపోతాయని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి పేదరికాన్ని, పేదలను చూశానన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారి పట్ల తనకు ప్రేమ, అభిమానం ఉన్నాయని, వారిని ఇబ్బంది పెట్టి చేసేదేముందని అన్నారు. "మూసీని చుట్ట చుట్టి సూట్‌కేసులో పెట్టుకుంటానా? మా ఇంటికి తీసుకెళ్తానా? విదేశాలకు తీసుకెళ్లి దాచుకుంటానా? ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది.. అనర్థాలు తగ్గించాల్సిన పరిస్థితి ఉంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు కిలోమీటర్ల మేర మూసీనది పరివాకవాక ప్రాంతం ఉందని, బఫర్‌జోన్‌లో ఇల్లు కట్టుకున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాలన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రతిపాదనను స్వాగతిస్తున్నాని సీఎం తెలిపారు. వెంటనే సర్వే చేసి అంచనా వేయలని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలిచ్చారు.నాగార్జునకు అధికారులు ముందే చెప్పారు

సినీ నటుడు నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ విషయంలో తొలుత అధికారులు వెళ్లి ఆయనకు చెప్పారని, కానీ.. ఆయన స్పందించకపోవడంతో హైడ్రా వెళ్లి కూలగొట్టిందని సీఎం రేవంత్ తెలిపారు. అయితే, "ఆ తర్వాత నాగార్జున స్వయంగా ముందుకొచ్చి ప్రజలకు ఆదర్శంగా ఉండదలుచుకున్నానని, ఇలాంటి వివాదాలు వద్దంటూ.. చెరువు పునరుద్ధరణకు రెండు ఎకరాల చెరువు స్థలాన్ని అప్పగించారు. అలాంటి సందర్భాలను అభినందిస్తాం" అని అన్నారు.

బతుకమ్మకుంట ప్రారంభోత్సవంబతుకమ్మ కుంట ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రారంబోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఛే నెంబర్ చౌరస్తా వద్ద వందలాది మంది మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి బతుకమ్మ కుంట వరకు సీఎం కాలినడకన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాత్రి 7.30గంటల సమయంలో బతుకమ్మ కుంటను ప్రారంభించారు. బతుకమ్మ కుంటకు మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేరు పెట్టాలన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచన మేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంబర్‌పేటలో అన్ని ప్రభుత్వ ఆఫీసులు ఒకేచోట ఉండేలా మినీ సెక్రటేరియట్ లాంటి భవనాన్ని కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాగా, 50 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను హైడ్రా కాపాడిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ.. కబ్జాకు గురైన బతుకమ్మ కుంటను పునరుద్దరించాలని మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు, హైడ్రా కృషితో తన కల సాకారమైందన్నారు. కాగా, హైడ్రా కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పాటను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు.

# మహా బతుకమ్మ వేడుకల్లో.. మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు

హైదరాబాద్: సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఈ మేరకు మహా బతుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. ఈ బతుకమ్మ వేడుకలకు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు హాజరై.. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. థాయ్‌లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ ఒపాల్ సుచత చువాంగ్ పాల్గొని బతుకమ్మను వేడుకలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి అందాల భామలు బతుకమ్మ ఆడారు. ఈ మేరకు మిస్ వరల్డ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల్చర్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపింది.కాగా, తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. చరిత్ర సృష్టించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను ప్రభుత్వం చేపట్టింది.




ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు.

# నేటి నుంచి తనిఖీలు షురూ..అమల్లోకి ఎన్నికల కోడ్..

## మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..









**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘంయు విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొుత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.

ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలనుబి పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.సరైన పత్రాలు ఉంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి.

వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు.. ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు.. వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి

# పదవీ విరమణ శుభాకాంక్షలు-సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలకనున్న ఆర్మీ జవాన్

**చిలుకూరు ముద్దుబిడ్డ బెల్లంకొండ రవి**

**22 సంవత్సరాల పాటు దేశ రక్షణకు సేవలందించిన భారత సైనికుడు**

**ఆపరేషన్ సింధూర్లో పంజాబ్లోని ఫిరోజ్పూర్ సరిహద్దుల్లో పాల్గొన్న చిలుకూరు జవాన్**

**ది. 30-09- 2025 పదవి విరమణ**









**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామానికి చెందినటువంటి బెల్లంకొండ రవి సన్నాఫ్ వేలాద్రి, తన బాల్యం ఫస్ట్ క్లాస్- 7 క్లాస్ వరకు చిలుకూరు నవభారత్ స్కూల్లో 1992- 98, 8వ క్లాస్ , 9 వక్లాస్ వరకు చిలుకూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో, 1998- 2000 అదేవిధంగా టెన్త్ క్లాస్ కోదాడలో ప్రగతి విద్యా నికేతన్ 2000 - 2001, ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం,మండల సహకార జూనియర్ కాలేజ్ కోదాడ, డిగ్రీ లో ప్రథమ సంవత్సరం జాయిన్ అయ్యే సమయంలో దేశం మీద ప్రేమ, అభిమానంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2003 సంవత్సరంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొని మొదటి సెలక్షన్లో సెలెక్ట్ అయ్యాడు. మహారాష్ట్రలో హేమ నగర్ లోని ట్రైనింగ్ 31- 7 -2005 జాయిన్ అయ్యాడు. తన మొదటి పోస్టింగ్ పంజాబ్లో ఫిరోజ్పూర్, తర్వాత 2006 నుండి 2009 వరకు జమ్మూ లో సత్ వారిలో, తర్వాత 2011 జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లోని బద్గం, తర్వాత 2011 నుండి 2014 వరకు పంజాబ్లో గురుదాసపూర్, 2015 నుండి 18 వరకు పంజాబ్ లోనే మిర్థల్, (హిమాచల్ ప్రదేశ్ బోర్డర్ ) 2018 నుండి 2020 వరకు మహారాష్ట్రలో ట్రైనింగ్ సెంటర్ అహమదా నగర్, తర్వాత 2020 నుండి 23 వరకు పంజాబ్లో బాదంతి, 2023 ఫిబ్రవరి 25వ తారీకు నుండి సెప్టెంబర్ రెండో తారీకు 2025 వరకు పంజాబ్, 4-9- 2025 నుండి 30 -9 -2025 అహ్మదా నగర్ డ్యూటీ లో దేశ రక్షణకై మన భారత దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో సేవలు అందించి 2025- 9-30వ తారీకు సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలుకుతున్నాడు.

22 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తను సాధించిన మెడల్స్

స్పెషల్ సర్వీస్ మెడల్ సురక్ష 4 -4 -2007లో వచ్చినది.

హయార్టిట్యూడ్ మెడల్ 5 -7- 2010

సైన్య సేవా మెడల్ జమ్మూ కాశ్మీర్ 6 -1- 2011

9 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్ 6 -10- 2012

75 ఇండిపెండెన్స్ మెడల్ 15- 8- 2022

20 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్ 6 -10- 2023 తను సాధించిన మెడల్స్.

ప్రమోషన్స్

2011, 2016, 2019, 2021, విధంగా 22 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో చివరగా ఆపరేషన్ సింధూరిలో కూడా పాల్గొన్నాను అని చెప్పడం జరిగింది. ఇలాంటివి ఎన్నో వడదొడుకులు ఎదుర్కొన్నానని సూచించాడు. తను సాధించిన మెడల్స్ ప్రమోషన్స్ నాకు చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.

# ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి



**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ, సెప్టెంబర్ 29: నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై ఆటో, కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులతోపాటు అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అయితే బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఇక మృతదేహాలను సైతం స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో వీరంతా దేవరకొండ మండలం ముదిగొండ అవాసం మటిక తండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు.. రాత్లావత్ భాస్కర్ (29), రాత్లావత్ వినోద్ (29), సఫవత్ రవి (29)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక బతుకమ్మ - ఓల్డ్ వీటి కాలనీవాసులు





**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ పట్టణం ఓల్డ్ వీటి కాలనీ వనమ దామోదర్ నివాసంలో ఏర్పాటు చేసుకున్న కాలనీవాసులు సద్దల బతుకమ్మ సోమవారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వనామ శోభ, జ్యోతి, లావణ్య, సునీతలు మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. కాలనీవాసులతో కలిసి బతుకమ్మ ఆడి, పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూప, ధనుసా, పద్మా, రజిత కాలనీవాసులు ఇతరులు పాల్గొన్నారు

# నూతనంగా శ్రీ విజయ కృష్ణ దీపావళి బాణాసంచా దుకాణం ప్రారంభోత్సవం.






**నమస్తే హైదరాబాద్ :**నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ విజయ కృష్ణ దీపావళి బాణాసంచా షాపును హుజూర్నగర్ రోడ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసినటువంటి షాపు ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి డాక్టర్ జాస్తి సుబ్బారావు, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, వీరారెడ్డి, నజీర్, శివ, ఇర్ఫాన్, ఉపేందర్ తదితరులు షాప్ యజమాన్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం.

**పూలనే దేవతలుగా భావించి కొలిచే గొప్ప సంస్కృతి మనది.**

**బతుకమ్మ పండుగను అంబరాలు అంటే సంబరాలతో నిర్వహిస్తున్న గోపిరెడ్డి నగర్ వాసులు అభినందనీయులు.**

**మాజీ సర్పంచ్లు ఎర్నేని వెంకటరత్నం బాబు, కుసుమ దంపతులు.**



**నమస్తే హైదరాబాద్ :** గోపి రెడ్డి నగర్ బంగారు బతుకమ్మ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా వేడుకలు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అని కోదాడ మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు కుసుమ దంపతులు అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో బతుకమ్మ సంబరాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలనే దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదన్నారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని గోపిరెడ్డి నగర్ బంగారు బతుకమ్మ కమిటీ అంబరాన్ని అంటే సంబరాలతో బతుకమ్మ పండుగ నిర్వహించడం అభినందనీయం అన్నారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తవరపు పాండురంగారావు ముత్తి నేని సైదేశ్వరరావు నూనె సులోచన , అంజన్ గౌడ్, కందుల కోటేశ్వరరావు, ఉప్పుగల్ల శ్రీను,వెంకటాచారి గంధం పాండు సాతులూరి గురవయ్య, బంగారు బతుకమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అన్నదానం పుణ్యకార్యం.

**దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి**

**గోపిరెడ్డి నగర్ 5 వ వీధిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.**

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు.**



**నమస్తే హైదరాబాద్** అన్నదానం పుణ్యకార్యమని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ ఐదవ వీధిలో విగ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం బతుకమ్మ వేడుకల్లో స్థానికులతో కలిసి కోలాట ప్రదర్శనలో పాల్గొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా గౌరమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బతుకమ్మ వేడుకలకు అన్ని విధాలుగా సహకరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుముల సాయికుమార్, శ్రీ లోజు కృష్ణ చారి, దేవరపల్లి వెంకటరామిరెడ్డి, లంకెల శ్రీనివాస్ రెడ్డి, ఆత్కూరి కొండల్, మహేష్ రెడ్డి,వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, సతీష్ రెడ్డి,చిత్తలూరు శివయ్య, అగ్గడి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అరకు కాఫీకి అవార్డుపై సీఎం హర్షం

అమరావతి, సెప్టెంబరు 28: ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో చేంజ్ మేకర్ ఆఫ్ ద ఇయర్ -2025 అవార్డును అరకు కాఫీ దక్కించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. అరకు కాఫీ తోటల సాగులో గిరజన రైతులు అవిశ్రాంతంగా.. అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాలను పొందడంతోపాటు ప్రపంచ స్థాయి గుర్తింపునూ సాధించారని అన్నారు. అద్భుతమైన విజయాన్ని దక్కించుకున్న గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్‌కు అభినందనలు తెలిపారు.

# ,గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు..ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** మహాకవి గుర్రం జాషువా ఆశించిన విధంగా రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ఆ మహానీయుడికి మనం అందించే నిజమైన నివాళి అని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఎం.ఇ.ఎఫ్ (మాదిగ ఉద్యోగుల సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1895 నాటి క్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకుని, సమాజంలో సమానత్వం కోసం జాషువా చాలా కృషి చేశారు. ఆయన రచనల్లోని, ముఖ్యంగా 'గబ్బిలం' సందేశాన్ని సమాజం నేర్చుకోవాలని, ఇన్ని సంవత్సరాల తర్వాత మనం ఆయనను గుర్తుంచుకుంటున్నామంటే, అది ఆయన కవిత్వం యొక్క గొప్పదనం. అటువంటి మహానీయులు మన రాష్ట్రంలో జన్మించడం మనందరికి గర్వకారణమని అన్నారుఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబద్ధతను ఆయన ప్రశంసించారు. కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మన రాష్ట్ర ప్రజల అదృష్టమని, ఆయన పీ 4 కాన్సెప్ట్ తో ముందుకు సాగుతున్నారు. జాషువా ఏ సమాజాన్ని అయితే కోరుకున్నారో, ఆ సమాజాన్ని నిరూపించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అందరూ సమానంగా జీవించాలని జాషువా కలలను ఆచరణలోకి తీసుకురావడానికి మనమందరం కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన అత్యుత్తమ ప్రదర్శన పరిచిన కనబరచిన ఉపాధ్యాయులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన వారిని మెడికల్, త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయనకి ఉద్యోగ సంఘ నాయకులు అందరూ ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి, పౌరసన్మానం నిర్వహించారు.



సభా అధ్యక్షులు జడ రామయ్య , ఎం.ఇ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భిక్షాలు , ముఖ్య వక్త డప్పోల్ల రమేష్ గారు, జిల్లా అధ్యక్షులు ఐజాక్ సబా వేదికపై ఉన్న సోదర సోదరీమణులకు, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉద్యోగ సంఘ నాయకులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలనుతెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నంగి రమేష్, జలదంకి నర్సింగరావు, వర్ల దేవదాస్, యాదవ్ సంఘ నాయకులు మట్లే మాధవరావు, గిరిజన సంఘ నాయకులు జగన్నాథం వైకుంఠం, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపోతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రాయపాటి రాజశేఖర్, చదలవాడ శ్యాం ప్రసాద్, ఎండూరి పోతులూరయ్య, గౌడపేరు కాంతారావు, చదలవాడ కిట్టు, రావినూతల ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

# మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్'..

**ఇది కదా మ్యాచ్ అంటే..! ఇలాంటి ఆట కదా అభిమానులు కోరుకునేది.! 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మ్యాచ్ చివరి వరకు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని మునివేళ్లపై నిలబెడుతూ సాగిన ఫైనల్‌లో భారత ఆటగాళ్లు.. జూలు విదిలించారు.**




చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు స్టార్టింగ్‌లోనే షాక్ తగిలింది. ఈ టోర్నీలో సూపర్ ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ రెండో ఓవర్ తొలి బంతికి ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య%ా% షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సల్మాన్ అఘాకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇక టీమ్ ఇండియా 20 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. ఫహీమ్ అష్రఫ్ బౌలింగ్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ నాలుగో ఓవర్లకు ముగిసే సరికి 25/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియాకు చిరస్మరణీయమైన విజయాన్నందించాడు. 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును తిలక్ వర్మ ఆదుకున్నాడు. సంజూ శాంసన్, శివమ్ దూబే సాయంతో టీమిండియాకు విజయ తిలకం దిద్దాడు. చివరికి ఓవర్‌లో టీమిండియాకు 10 పరుగులు అవసరమవ్వగా.. తిలక్ వర్మ సిక్స్ బాది, సింగిల్ తీయగా.. రింకూ సింగ్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ టోర్నీ మొత్తంలో ఒకే ఒక్క బంతి ఆడిన రింకూ సింగ్.. విన్నింగ్ షాట్‌తో మ్యాచ్ ఫినిషర్‌గా తన సత్తా చాటుకున్నాడు.మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించిది: ప్రధాని మోదీఫైనల్లో పాక్‌ను భారత్ మట్టికరిపించడంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. యుద్ధభూమిలోనూ, మైదానంలోనూ ఒక్కటే ఫలితమన్నారు. "మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించింది. ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు మోదీ..రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా టిమిండియాకు అభినందనలు తెలిపారు. ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ గెలిచినందుకు టీం ఇండియాకు నా హృదయపూర్వక అభినందనలు. టోర్నమెంట్‌లో జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.. ఆటలో దాని ఆధిపత్యాన్ని సూచిస్తుంది. భవిష్యత్తులో టీం ఇండియా కీర్తిని నిలబెట్టుకోవాలని నేను కోరుకుంటున్నాను.. అంటూ ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు.ఇటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా టీమ్ ఇండియాకు అభినందనలు తెలుపుతు పోస్టులు పెట్టారు. ఈ అద్భుత విజయం సాధించడం లో కీలక పాత్ర పోషించిన క్రికెటర్ తిలక్ వర్మ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ లో తెలంగాణ రాష్ట్రాని కి గొప్ప పేరు, గౌరవం తెచ్చారని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు.. అద్భుతమైన టీం వర్క్, డెడికేషన్, ఆత్మవిశ్వాసంతో పాకిస్తాన్ మీద విజయం సాధించి దేశం గర్వించేలా చేశారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఈ గెలుపుతో భారత్ ఆసియా కప్ చరిత్రలో తొమ్మిదో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఒకే టోర్నీలో మూడుసార్లు తలపడగా, మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాయి. తిలక్ వర్మ ధైర్యవంతమైన ఇన్నింగ్స్, కుల్దీప్ స్పిన్ మాయా ఈ ఫైనల్‌ను ప్రత్యేకంగా మార్చాయి.

# మర్థత, అనుభవం ఫలితమే చార్జీల తగ్గింపు

అమరావతి, సెప్టెంబరు 28 'వైసీపీ హయాంలో ఎప్పుడు చూసినా ట్రూ-అప్ ప్రతిపాదనలే ఉండేవి. కానీ తొలిసారి ట్రూడౌన్ వచ్చేలా చేశాం. ఇలా ఆదా చేసిన డబ్బుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గిస్తున్నాం. సమర్థతకు.. అనుభవానికి వచ్చిన ఫలితమిది. దీని వల్ల ప్రజలపై రూ.1,000 కోట్ల భారం తగ్గింది.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టి, సక్రమంగా నిర్వహించినప్పుడు, సంస్కరణలను సమర్థంగా అమలు చేసినప్పుడు ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. టీడీపీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలతో ఆయన ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణలతో పన్నుల తగ్గి సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరగా.. విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి తక్కువ ధరకు కరెంటు కొనుగోళ్లు చేపట్టడం వల్ల సుమారు రూ.వెయ్యి ఆదా చేయగలిగామన్నారు.జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని మించిన స్థాయిలో 'సూపర్ జీఎస్టీ .. సూపర్ సేవింగ్స్' కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలను ప్రజలకు వివరించేందుకు అక్టోబరు 19 వరకు పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అందులో భాగంగా సుమారు 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలిసి, జీఎసటీ 2.0 ప్రయోజనాలను వారికి వివరించాలన్నారు. 'జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయం. పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుంది. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను జీఎస్టీ ఉత్సవ్‌లో భాగంగా ప్రజలకు వివరిద్దాం. ఈ సంస్కరణల ప్రభావం పారిశ్రామిక, ఆటోమొబైల్, ఫార్మా వంటి రంగాలపై పూర్తిగా కనిపిస్తోంది. ఆ రంగాల అభివృద్ధికి ఇవి దోహదపడతాయి. ద్విచక్ర వాహనాలు, ఏసీలు, కార్లు వంటి వాటిపై జీఎస్టీ బాగా తగ్గింది. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల ధరలు భారీగా తగ్గాయి. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయంపై ధన్యవాదాలు తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఏడాదిలో ప్రజలకు ఏం చేశామో వివరించాం. అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని కూడా చేపట్టాలి' అని పిలుపిచ్చారు. ఇంకా ఏమన్నారంటే..గత ప్రభుత్వం నాశనం చేసింది..

గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసింది. ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోళు చేపట్టింది. దీంతో విద్యుత్ చార్జీల కొనుగోళ్ల భారం ప్రజలపై పడింది. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టాం. ప్రభుత్వ డబ్బులే కదా.. ఖర్చయిపోతే మనకేంలే అనుకోలేదు. ప్రతి రూపాయినీ బాధ్యతాయుతంగా ఖర్చు చేస్తున్నాం.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్

సూపర్ సిక్స్ పథకాలు హిట్ అయ్యాయి. ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. మెగా డీఎస్సీ.. మెగా హిట్ అయింది. నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో



పాల్గొనప్పుడు వారి కళ్లలో ఆనందం చూసి చాలా సంతోషించా. 15 నెలల కాలంలో 4.71 లక్షల మందికి ఉద్యోగాలిచ్చాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2.0 వంటి పథకాలు సక్సెస్ చేశాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నాం. మరే ఇతర రాష్ట్రంలోనూ ఇవ్వనన్ని పింఛన్లు ఇస్తున్నాం. హంద్రీ-నీవా పూర్తి చేసి కుప్పంకు నీళ్లు ఇచ్చాం. పోలవరం పూర్తి చేస్తున్నాం. ఇతర సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. అక్టోబరు 4న 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రతి లబ్ధిదారుకూ రూ.15 వేలు ఇస్తాం. ఏ ఎన్నిక వచ్చినా కూటమి పార్టీలదే గెలుపు అన్నట్లుగా ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అనునిత్యం ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. అదే విధంగా నేతల పనితీరు మీదా ఫీడ్‌బ్యాక్ తెప్పించుకుంటున్నాం. పార్టీ, ప్రజల కోసం పనిచేసే వారే నాకు దగ్గరవుతారు. మాటలు చెప్పి కాలక్షేపం చేసేవారికి నా దగ్గర స్థానం లేదు. తప్పుడు ప్రచారమే వైసీపీ ఆచారం రాష్ట్రంలో ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుంది. తప్పుడు పోస్టులు పెడుతూ తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి పంపుతున్నారు. వాళ్లు పెట్టే ఒక్క పోస్టుకూ ఆధారం ఉండదు. వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారు. వైసీపీ నుంచి గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారు. మండలిలో మాత్రం రకరకాల డ్రామాలు ఆడుతున్నారు. ప్రభుత్వం చేసే మంచి పనినే కాదు.. వైసీపీ చేసే దుష్ప్రచారాలను.. డ్రామాలను కూడా ప్రజలకు వివరించాలి. ఈ బాధ్యతను నేతలు, కార్యకర్తలు తీసుకోవాలి. విద్యుత్ చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం తాడేపల్లిలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో సుమారు రూ.1,000 కోట్లను ఆదా చేసి, ప్రజలకు లబ్ధి చేకూర్చామని.. రానున్న రోజుల్లో విద్యుత్ చార్జీల భారాన్ని మరింతగా తగ్గిస్తామని ప్రకటించారు.

# సినిమా



## ఎట్టకేలకు కుదిరిందయ్యో.

మెగాస్టార్ చిరంజీవి సినిమాల కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న చిరు.. మరోవైపు కొత్త ప్రాజెక్ట్స్ సైతం ఒకే చేస్తున్నారు. బింబిసార మూవీ ఫేమ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర సినిమా చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో త్రిష కథానాయికగా నటిస్తుండగా..మరోవైపు డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమా చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇవే కాకుండా డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో మరో ప్రాజెక్ట్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ సినిమా గురించి నిత్యం ఏదోక న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది.లేటేస్ట్ సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయిక ఫిక్స్ అయినట్లు టాక్ నడుస్తుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. మాఫియా బ్యాక్ డ్రాప్ లో వచ్చే ఈ సినిమాలో చిరు జోడిగా అనుష్కను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నరాట బాబీ. ఇప్పటికే ఈ మూవీ స్టోరీని అనుష్కకు చెప్పగా.. ఆమె పాజిటివ్ గా స్పందించిందని టాక్. ఇప్పటికే నాగార్జున, వెంకీతో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుష్క.. ఇప్పుడు చిరుతో సైతం కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఇటీవలే లేడీ ఓరియెంటెడ్ ఘాటి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన అనుష్క. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీకి అంతగా రెస్పాన్స్ రాలేదు. కానీ యాక్షన్ సీన్లలో అనుష్క అదరగొట్టింది. ఇక ఇప్పుడు చిరుతో ఈ బ్యూటీ ప్రాజెక్ట్ చేయనుండడంతో అంచనాలు తీవ్రస్థాయిలో ఏర్పడ్డాయి.





## ఈ వ్యాధిగ్రస్తులకు.. బెండకాయలు విషయంతో సమానమట.

మన రోజువారీ ఆహారంలో తీసుకునే కూరగాయాల్లో బెండకాయ కూడా ఒకటి. ఇందులో ఉండే అనేక రకాల పోషకాల మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా బెండకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది, మలబద్ధక సమస్య నుంచి ఉపసమనం కలిగిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కాలేయాన్ని ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. గుండె సమస్యల చికిత్సలో చురుకైన పాత్ర పోషించే పాలీఫెనాల్స్ ఉన్నందున గుండె జబ్బులతో సంబంధం ఉన్న వాపును తగ్గించడానికి కూడా ఇది చాలా మంచిది.

కానీ బెండకాయ తినే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవలసి ఉంటుంది. ఇది ఎల్లప్పుడూ అందరికీ మంచిది కాకపోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కొన్ని వ్యాధులు ఉన్నవారికి ఇది ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. దీని గురించి డాక్టర్ అనిల్ పటేల్ మాట్లాడుతూ.. మూత్రపిండాల్లో రాళ్లు, ఆర్థరైటిస్, జీర్ణ రుగ్మతలు ఉన్నవారు బెండకాయ తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మాత్రమే వీరు వాటిని తినాలి.. లేదంలో వీరు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఎలాంటి సమస్యలను ఉన్నవారు బెండకాలయను తినకూడదు

మూత్రపిండాల్లో రాళ్లు

బెండకాయలో అధిక స్థాయిలో ఆక్సలేట్లు ఉంటాయి. ఇది శరీరంలోని కాల్షియంతో కలిసి కాల్షియం ఆక్సలేట్ రాళ్లను ఏర్పరుస్తాయి. ఇవి సాధారణంగా మూత్రపిండాలలో కనిపించే రాళ్ళు. ఇప్పుడు, మీకు వంశపారంపర్యంగా ఆరోగ్య సమస్య ఉంటే, బెండకాయను తినకుండా ఉండటం మంచిది. మీరు దానిని తింటుంటే, చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే తినండి.

కీళ్ళవాతం

యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల కీళ్ల వాతం వస్తుంది. దీనివల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. బెండకాయలో ఉండే ఆక్సలేట్లు యూరిక్ యాసిడ్ స్ఫటికీకరణకు సహాయపడతాయి. దీని వల్ల మీ పరిస్థితి మరింత దిగజార్చవచ్చు. కీళ్లవాతంతో బాధపడేవారు బెండకాయల పూర్తిగా దూంగా ఉండండి. ముఖ్యంగా సీతాకాలంలో వాటి జోలికి అస్సలూ వెళ్లకండి.

జీర్ణ సమస్యలు ఉన్న వ్యక్తులు

బెండకాలలో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ, గ్యాస్, ఉబ్బరం, ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్, అజీర్ణం వంటి సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. ఎందుకంటే బెండకాయ తినడం వల్ల వారి సమస్యలు మరింత పెరగవచ్చు. అలా కాదని మీరు బెండకాయలను తింటే కడుపు నొప్పి, అసౌకర్యం కలుగుతాయి. ఈ పరిస్థితులు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే బెండకాయలను మీ హారంలో చేర్చుకోండి.

రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు

బెండకాయలో విటమిన్ %ఖ% కి సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడంలో సహాయపడుతుంది. రక్తం పలుచబరిచే మందులు తీసుకునే వ్యక్తులకు, బెండకాయలను తినడం వల్ల వారి మందుల వినియోగంపై ప్రభావంపై చూపుతుంది. అలాగే రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. అలాంటి వ్యక్తులు బెండకాయను తీసుకోకుండా ఉండడం లేదా డాక్టర్ సలహా మేరకు మాత్రమే వాటిని తినడం చేయాలి. లేదంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

## కొబ్బరి నీళ్లు కొనలేరా?.. రూపాయి ఖర్చులేని ఎనర్జీ డ్రింక్..

ఒకప్పుడు సామాన్యుడికి అందుబాటులో ఉన్న లేత కొబ్బరి ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో రూ. 30-రూ. 40 ఉన్న కొబ్బరి ఇప్పుడు అనేక మార్కెట్లలో రూ. 70-రూ. 80కు అమ్ముడవుతోంది. దీంతో సహజ సిద్ధమైన శీతలీకరణ పానీయానికి చాలామంది దూరమవుతున్నారు.

ఈ పెరుగుతున్న సమస్య మధ్య, సిద్ధ వైద్యుడు డాక్టర్ కె.శివరామన్ ఆరోగ్యకరమైన, చౌకైన ప్రత్యామ్నాయాన్ని సూచించారు. అది మన సంప్రదాయ పానీయం మజ్జిగ. “సాధారణంగా వేసవి కాలంలోనే మజ్జిగ తీసుకుంటారు. కానీ ఇది ఏడాది పొడవునా తాగే పానీయం,” అని డాక్టర్ శివరామన్ ఇటీవల వీడియో సందేశంలో చెప్పారు. లేత కొబ్బరి కంటే మజ్జిగ చవకైనది, ఆరోగ్య ప్రయోజనాల విషయంలో మెరుగైనది కూడా. మజ్జిగ వైద్య గుణాలు మజ్జిగ అనేది విష పదార్థాలను తొలగించడానికి చిలికిన పెరుగు. ఇందులో కేవలం లాక్టోబాసిల్లస్ వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా మాత్రమే ఉంటుంది. ఈ మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. “పిల్లలకు రోజూ మజ్జిగ ఇవ్వండి. వారికి ఆ అలవాటు చేయండి. ఇది కేవలం నీటి కంటే మెరుగైన పానీయం,” అని ఆయన ఉద్ఘాటించారు.పురాతన సిద్ధ గ్రంథాల నుంచి డాక్టర్ శివరామన్ ఒక సూత్రాన్ని గుర్తు చేశారు. అది: నీటిని కాచి తాగాలి, మజ్జిగను పలచగా చేసి తాగాలి, నెయ్యి కరిగించి తినాలి. ఈ మూడింటిని పాటిస్తే రోగాలు దరిచేరవని ఆయన వివరించారు.

మజ్జిగతో అదనపు ప్రయోజనాలు మజ్జిగలో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం వల్ల డీహైడ్రేషన్ నివారించడమే కాదు, చెమట ద్వారా కోల్పోయిన ఖనిజాలు తిరిగి శరీరానికి అందుతాయి.

## ‘హారిస్ రవూఫ్ భారత్ కోసం పనిచేసే ఓ రా ఏజెంట్’

: కేవలం 14 రోజుల్లోనే, పాకిస్తాన్ జట్టు టీమిండియా చేతిలో మూడు ఘోర పరాజయాలను చవిచూసింది. వివాదాలు, ఉద్రిక్తతల మధ్య ఆడిన 2025 ఆసియా కప్‌లో, టీం ఇండియా ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఇది టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. ఫైనల్‌లో పాకిస్తాన్ తరపున అత్యంత చెత్త బౌలర్‌గా నిరూపితమైన హారిస్ రవూఫ్‌పై అభిమానుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అతని తొలగింపునకు డిమాండ్లు వస్తున్నాయి. పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ అజామ్ చేసిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది. రవూఫ్‌ను భారతీయ గూఢచారి అని పిలుస్తోంది. కానీ, ఈ పోస్ట్ వెనుక నిజం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..?

సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో, టీమ్ ఇండియా పాకిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో, టీమిండియా 9వ సారి ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. పాకిస్తాన్ ఇతర బౌలర్లు పటిష్ట ప్రదర్శన ఇచ్చి టీమ్ ఇండియాకు సమస్యలను సృష్టించగా, ఫాస్ట్ బౌలర్ రౌఫ్ ఘోరంగా ఓడిపోయాడు. రౌఫ్ కేవలం 3.4 ఓవర్లలో 50 పరుగులు ఇచ్చి వికెట్ కూడా తీయలేకపోయాడు. చివరి ఓవర్‌లో అతను 10 పరుగులు డిఫెండ్ చేయాల్సి వచ్చింది. కానీ, అతను అలా చేయడంలో విఫలమయ్యాడు.

టోర్నమెంట్ ప్రారంభంలో, భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో రవూఫ్ తన అసభ్యకరమైన భాష, రెచ్చగొట్టే హావభావాలతో ఇప్పటికే వివాదాల్లో చిక్కుకున్నాడు. అయితే, మైదానంలో అతని ప్రదర్శన పాకిస్తాన్ జట్టుకు సహాయం చేయలేకపోయింది. దీంతో అతను



విమర్శలకు గురయ్యాడు. ఇంతలో, ఫైనల్ తర్వాత, బాబర్ అజామ్‌కి ఆపాదించబడిన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ స్క్రీన్‌షాట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రవూఫ్ భారత నిఘా సంస్థ %=ూాఔ%కి గూఢచారి అని ఆరోపించింది. పాకిస్తాన్ ప్రభుత్వం దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.

ఆ వైరల్ పోస్ట్‌లో “హారిస్ రవూఫ్ పై దర్యాప్తు ప్రారంభించాలని నేను పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. అతను ఎల్లప్పుడూ భారత్‌పై చివరి రెండు ఓవర్లు బౌలింగ్ చేసి జట్టు గెలవడానికి సహాయం చేస్తాడు. నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు %వీజ+ (౨20 ఔశీతీశ్రీ్స జబజూ% 2022) లో అతను అదే చేశాడు. ఇప్పుడు దుబాయ్‌లో అతను దానినే పునరావృతం చేశాడు. శివం దుబే, తిలక్ వర్మ కొత్త ఆటగాళ్ళు. అతను వారిపై కూడా పరుగులు ఇస్తే, అతను ఖచ్చితంగా %=ూాఔ% ఏజెంట్” అంటూ కామెంట్స్ చేశాడు.


## భారత్, విండీస్ టెస్ట్ సిరీస్ నుంచి స్టార్ ఆటగాళ్లు ఔట్.

ఆసియా కప్ 2025లో టీమిండియా విజయం తర్వాత, భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే, ఈ సిరీస్‌కు ముందు, వెస్టిండీస్ కష్టాలు పెరుగుతున్నాయి. భారతదేశంలో పర్యటిస్తున్న వెస్టిండీస్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ అల్జారి జోసెఫ్ గాయం కారణంగా టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యాడు. జోసెఫ్ లేకపోవడం వెస్టిండీస్ బౌలింగ్ దాడిని మరింత బలహీనపరుస్తుంది. ఎందుకంటే ఇప్పటికే షమర్ జోసెఫ్ ఎదుర్కొన్న గాయంతో విండీస్ కుంగిపోయింది.

గాయం కారణంగా అల్జారి జోసెఫ్ జట్టుకు దూరం..

వెస్టిండీస్ క్రికెట్ బోర్డు (%జఔ×%) సోమవారం, సెప్టెంబర్ 29న సోషల్ మీడియా పోస్ట్‌లో అల్జారి జోసెఫ్ నడుము నొప్పి కారణంగా టెస్ట్ సిరీస్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. వెస్టిండీస్ బోర్డు ప్రకారం, ఫాస్ట్ బౌలర్ జోసెఫ్ వెన్నునొప్పి గురించి ఫిర్యాదు చేసి స్కాన్ చేయించుకున్నాడు. స్కాన్‌లో పాత నడుము గాయం పునరావృతం అయిందని తేలింది. దీనితో అతను సిరీస్ నుంచి తప్పుకున్నాడు.అద్భుత ఫామ్‌లో జోసెఫ్..

జోసెఫ్ తొలగింపు కరేబియన్ జట్టుకు పెద్ద దెబ్బ. స్పిన్నర్లకు అనుకూలమైన భారత పిచ్‌లపై అతని పొడవైన ఎత్తు, వేగం వెస్టిండీస్‌కు తేడాను కలిగిస్తాయి. అతని ఇటీవలి రెడ్-బాల్ ఫామ్ కూడా ఆశాజనకంగా ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో, అతను ఆరు ఇన్నింగ్స్‌లలో 13 వికెట్లు పడగొట్టాడు. జోసెఫ్ 40 టెస్ట్ మ్యాచ్‌లలో 124 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా, యువ ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్ తర్వాత ఈ సిరీస్ నుంచి తప్పుకున్న రెండవ ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు.జోసెఫ్ స్థానంలో వెస్టిండీస్ జట్టులోకి జెడియా బ్లేడ్స్ ఎంపికయ్యాడు. అతను ప్రస్తుతం టి20 జట్టుతో నేపాల్‌లో పర్యటిస్తున్నాడు. ఈ సిరీస్ పూర్తయిన తర్వాతే అతను భారతదేశంలో వెస్టిండీస్ జట్టులో చేరతాడు. 23 ఏళ్ల ఈ పేసర్ వెస్టిండీస్ తరపున మూడు వన్డేలు, నాలుగు టి20లు ఆడాడు. మొత్తం నాలుగు వికెట్లు పడగొట్టాడు. అతను 13 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 35 వికెట్లు కూడా పడగొట్టాడు.




బ్లేడ్స్ కంటే ముందు, వెస్టిండీస్ సెలెక్టర్లు స్టార్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్‌ను చేర్చుకోవాలని భావించారు. కానీ, అతను నిరాకరించాడు. ముందుగా షెడ్యూల్ చేసుకున్న వైద్య శస్త్రచికిత్స కారణంగా హోల్డర్ పర్యటనలో పాల్గొనడానికి నిరాకరించాడని సీడబ్ల్యూఐ పేర్కొంది. తరువాత బ్లేడ్స్‌ను ఎంపిక చేసినట్లు బోర్డ్ తెలిపింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..